# వ్యంగ్య రచన

ఇంట్లోకి వస్తున్న సుధ అటు ఇటు చూసి, తన చేతిలో ఉన్నదాన్ని పైటలో దాచేసుకుని రహస్యంగా తన గదిలోకి వెళ్ళిపోబోయింది.

చూపు ఆనని ఎనభై ఏళ్ళ బామ్మగారు వంటింటి గుమ్మంలోంచే ముక్కు ఎగ బీలుస్తూ ""ఏవరే అది. . . సుధ తల్లీ. . . పుస్తకం తెచ్చి నట్లున్నావ్" అంటూ గావు కేక పెట్టింది.

అంతే.

ఆ ఇంట్లోని పిన్నలు, పెద్దలు అంతా సావిట్లోకి చేరిపోయారు.

సుధ తెచ్చిన పుస్తకంలో "నవ కుసుమాలు" అనే సీరియల్ ఉంది. దాని కోసం వాళ్ళంతా పరితపించి పోతూ ఉంటారు.

అందరికీ ఒకేసారి కావాలి కాబట్టి పదిహేనేళ్ళ సుధ ఆ సీరియల్ బయటకు చదవడానికి సిద్ధమయింది. ఒంతావూపిరి తీసుకోవటంకూడామరిచారా అన్నట్లు శ్రద్ధగా వినడానికి ఆయత్తమయ్యారు.

సుధకి ఆమూలాగ్రం చదివే అలవాటు ఉంది. మొదలు పెట్టబోతూ ఉంటే—

"అవునే అమ్మడూ. . . బొమ్మె వరేశాడే?" అడిగారు బామ్మగారు.

"ఒక లేత మొహం గల యువతి ఒడిలో తల పెట్టుకుని పడుకున్న ఒక యువకుడు. . . దూరంగా ద్వారం వద్ద తీక్షణ దృక్కులతో ఒక యువతిని వేశారు" అంటూ చెప్పింది సుధ నవల మూడ్సులోకి వెళ్ళిపోతూ.

"ఓహో. . . అయితే వాళ్ళిద్దరూ కలిసి పోయారన్న మాట" సంతృప్తిగా తల తాటించింది బామ్మగారు. నలభై ఏళ్ళ బట్టీ విడి పోయిన ఆ జంట అంటే జాలి బామ్మగారికి.

"నువ్వుండువ రావమ్మా! అక్కని చదవనీ ముందు" అంటూ విసుక్కున్నాడు ఎనిమి దేళ్ళ బాబిగాడు. కాని, వాడికీ డాక్టర్ శాతకర్ణి, రవళి కలిసి పోవాలనే ఉంది.

సుధ చదవటం మొద లెట్టింది.

## సుధ చదివిన సీరియల్

(ముందు మాట: అఖిలాంధ్రుల అభిమానాన్ని చూరగొన్న రచయిత అనారోగ్య కారణంగా ఢిల్లీలో చికిత్స పొందుతున్న విషయం పాటకులకు విదితమే. అస్వస్థతగా ఉన్నప్పటికీ ప్రతి వారం 'మేటర్' పంపుతూ సహకరించటం ఎంతో ముదావహం.

ఎనిమిది మేజరు ఆపరేషన్లు, నాలుగు మైనరు ఆపరేషన్లు, మూడు సార్లు రక్తం మార్పిడి, రెండు సార్లు గుండె మార్పిడి, జరిగిన పిదప వారు ఇప్పుడే కోలుకుంటున్నారు.

డాక్టర్లు విశ్రాంతి తీసుకోమని కోరిన మీదట, 'ఇక నుంచి తాను నెల ఒక్కింటికి అయిదు సినిమా కథలు, పన్నెండు సీరియల్సు, రెండు విడి నవలలు మాత్రమే వ్రాయ దలుచుకున్నట్టు' నిర్ణయం తీసుకున్నామని తెలియ జేస్తున్నారు.

సరి కొత్త పంథాలో, కేవలం రెండే రెండు పాత్రలతో, భావ సంఘర్షణ, ప్రకృతి వర్ణన ప్రధానంగా గత నూట డెబ్బై మూడు వారాలుగా ధారావాహికంగా వెలువడుతున్న ఈ సీరియల్, మరో నాలుగు సంవత్సరా లయినా కనీసం నడిపించ దలిచిన శుభవార్త తన అభిమాన పాటకులకు తెలియజేస్తూ, తన డెబ్బై మూడవ జన్మదిన సందర్భంగా మా పాటకుల కందరికీ తమ శుభాకాంక్షలు అందజేస్తున్నారు.

—సంపాదకులు )

బామ్మగారి ఇంటి సావిట్లో ఏభై రెండు మీటర్ల నిడివిగల గాఢమైన నిట్టూర్పులు, రెండు 'హా'లు, , ఒక దుబ్బుమన్న చప్పుడు, నిశ్శబ్దంలో కలిసి పోయాయి.

గమనిక: ఈ సీరియల్ని ప్రశంసిస్తూ గత వారం వచ్చిన, 1,15,432 ఉత్తరాలు రెండవ సప్లిమెంటుగా ప్రచురించాం. పలయువారు వెల చెల్లించి కొనగలరు.

## ఇక అసలు కథ :

ప్రకృతి మాత ప్రసవించిన పసిహృదయాంతర్యామివలె నిండు చంద్రుడు ఆకాశాన మందస్మితావలంబు డయ్యాడు.

మెల్లమెల్లన వీస్తున్న మలయ మారుత సమీర గాలుల సవ్వడి, సుమధుర, మంజుల మోహనంగా వీణియ మీటినట్లున్నది.

అల్లనల్లన ఆడే ఆకుల అలజడి పసిపాపల నవ్వుల కేరింతల బోలి మనసును గిలిగింతలు పెడుతున్నది.

సిందారబోసినట్లున్న వెన్నెల, మనసును మత్తెక్కించే మల్లెల మలయు వాసన, గిలిగింతల పలయు సమీరతాలు, ఇవేవీ 'రవళి' మనసు వాకట్లుకో లేక పోతున్నాయి. యవ్వనం ప్రఫుల్లమవుతున్న ఆమె మనసులో దావానలం రెలరేగుతోంది. ప్రకృతి ప్రళయ నృత్యం చేస్తోంది. పన్న సముద్రాలు ఆమెపై సంకట మోహన పేము తున్నాయి. వంటరి తనాన్ని భరించలేని మనస్కారి రవళి వరండా లోంచి చెంగుచెంగున పరిగెత్తి పరిగెత్తి అవుట్హౌస్కి వెళ్ళిపోయింది.

మెల్లగా, మంద్రంగా, అరుణా రుణకాంతులతో విద్రాణమై ఉన్న, విశ్వత విలపాసితమైన బాల్కనీలో నిలుచుని, తన జీవితాన్ని పరిహాసించే ఆ చుక్కని సెను చీకటి వంటి నిశీధిలోకి చూస్తూ "ఎవ్వాళ్ళీ ఒంటరి జీవితం. . .ఈ స్వయం కృతానికి ఎవర్ని నిందించాలి?" అని వాపోతూ ఆత్మావలోకనం చేసుకొంది.

ఆమె కనుముందు, తాను—బావ, వాల్తేరు ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకొంటూ, మెరినా బీచ్లో గడిపిన సాయంత్రాలు, రవి పెళ్ళికి బొంబే వెళ్ళినప్పుడు, చరిత్ర ప్రసిద్ధి చెందిన తాజ్ మహల్ ప్రాంగణంలో ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసు కొంటూ గడిపిన సుమధుర క్షణాలు, అన్నీ సినిమా రీళ్ళ వలె ఒకదాని వెనుక మరొకటి తటిల్లతలా కనుపించసాగాయి.



"ఓడిపోయాను బావా! నేనే ఓడిపోయాను. ఐశ్వర్యం ఉందనే ధనమద గర్వంతో ఆత్మీయతకీ, ఆప్యాయతకీ విలువనివ్వలేదు నేను.

"రవళీ.. నీ కోట్ల రూపాయలు, నీ ఆస్తి సర్వస్వం ఇచ్చిందినా.. అవసరమయినవాడు... నువ్వు గొంతెత్తి కోరినవాడు.. పిడికెడు ఆత్మీయతని పురిషెడు ఆప్యాయతని కొని ఇవ్వవు సుమా!"

అని ఆనాడు నువ్వు ఉటంకించగా, ఆ వాక్యాల అర్థం నేను గ్రహించుకోలేక పోయాను. ఈనాటికి నేను పోగొట్టుకున్నదేమిటో అర్థమయ్యింది బావా.. బాగా అర్థం అయ్యింది.

వస్తున్నాను బావా.. వచ్చి, నీ పాదాలని నా కన్నీటి ప్రక్షాళనంతో కడిగితేనే కాని ఈ నా మనోభారం తీరదు బావా తీరదు!.."

వరద వెల్లువలాగ ప్రవహిస్తున్న కన్నీటి కాల్వల భీషణ భీభత్సాన్ని అరికట్టడానికి కూడా ప్రయత్నించక గిరుక్కున వెనుదిరిగింది రవళి.

అప్పటికప్పుడు తన నిర్ణయాన్ని తండ్రి రాజా హరనాథబాబుకి, తల్లి రాణి చంద్రమతీ దేవి గారికి తెలిపింది,

"ఈ ముదిమి వయసులో మమ్మల్ని వదిలి పెట్టి వెళ్ళిపోతావా తల్లీ" అని వాపోయి, దుఃఖంతో విచారిస్తున్న వారిని, అలవోకగా వూరడించి అన్నీ ఆలోచించుకునే ఈ నిర్ణయానికి వచ్చాను డాడీ! ఇక అడ్డు చెప్పక ఆశీర్వదించండి. ఐశ్వర్యం ఉన్న చోటుకి అభిమానం నోచి రాదు, అభిమాన ధన సంపత్సాగారం కోసం నేను ఈ త్యాగానికి సిద్ధపడుతున్నాను మమ్మీ ఈ త్యాగానికి సిద్ధపడుతున్నాను.

తన మనసులోని ఉద్దేశం వెల్లడించాక ఇక అక్కడ నిలువలేక పరుగు పరుగున వెళ్ళి అనంత దిగ్దంత విశాలాంతమైన పోర్టికోలో రెడీగా ఎదురు చూస్తున్న ఇంపోర్టెడ్ అంబాసిడర్‌లో కూలబడింది కల్లోలిత మానసికురాలైన రవళి.

కన్నవారి బంధాలను తెంచుకుని, నా వారు అనుకొన్న వారితో సంబంధాలు పెంచుకొనేందుకు ప్రయాణం సాగించింది ఆ ముగ్ధరాలు.

కారులోంచి వెనక్కి తిరిగిచూస్తూ, అంతా కనుమరుగై, చూపు కరువై పోయేవరకూ గుండెలు అవిసిపోయేలాగ తను పుట్టి పెరిగిన ఇంటి వైపు చూసి, ఆ తర్వాత నిస్పృహతో కూడిన ఆనంద మయ సందోహితంతో వెనుకకు వాలింది రవళి.

కారు ఎయిర్ పోర్ట్ చేరేసరికి వాల్తేరు పోయే ఫ్లయిటు బయలుదేరడానికి సిద్ధంగా ఉంది.

రవళికి విడిచిన జీవితాన్ని గుర్తుచేస్తూ, ఆ జీవిత చక్రాలలాగే విమానం ముందున్న ప్రొపెల్లర్ చక్రాలు కూడా గిర్రున తిరుగుతూ ప్రతిహాసిస్తున్నాయి.

ఇంపోర్టెడ్ కారులోంచి ఒక్క దూకులో గెంతి లోనికి పరుగెత్తింది, ప్రియ సందర్శనానంద సుభమయ భవితవ్యాన్ని కోరుకుంటున్న కన్నెపిల్ల రవళి.

రవళి టిక్కెట్టు కొనుక్కొని సీట్లో కూర్చున్న వెంటనే ప్లేను బయలుదేరింది. విమానం పూర్తిగా గాలిలో లేచాక బెల్టు సరిగా ఉందో లేదో చూసుకొని,

## విజయ దశమి

సాగిపోయెడి
జీవితంలోన
వెలరేగు కోర్కెలు
కొండంత సిబ్బెలు
బతుకమ్మలా నీడు
బ్రతుకంత నిండార
బ్రతుకు జీవితమ్ము
బ్రతుకంత వెలుగై
విజయ దశమి నీకు
విజయము కూర్చ
సాగించు పయనమ్ము
బ్రతుకంత హాయిగా.

— మార్గ్యాక ప్రమోదరావు

తాపీగా వెనక్కు చేరబడి తన భావి జీవిత అనంతానంత గంభీర భవిష్యత్తు గురించి ఆలోచించసాగింది.

ఇంతటి మనో వ్యాకులతలోనూ కూడా, కండక్టరు అడిగిన వెంటనే చూపించటం కోసం 'టికెట్' తన పర్సులోనే అందు విడిగానే ఉంచుకోవటం మాత్రం మర్చిపోలేదు. ఇది ఆమె క్రమశిక్షణాయుతమైన అభ్యాసానికి ప్రతీక.

వీటన్నింటికీ అతీతమైన ఆ విమానం, తనలో తాను నవ్వుకొంటూ, తన గాలిలో తను పోసాగింది.

* * *

( గుక్క తిప్పుకోవటంకోసం ఆగింది సుధ. అంతా గబగబ వూపిరిళ్ళు పీల్చుకున్నారు. విట్నార్చులు విడవడాలు అవీ అయ్యాయి. ఆలస్యం భరించలేక పోతున్నారు శ్రోతలు. సుధ మళ్ళీ మొదలుపెట్టింది. )

* * *

డాక్టర్ శాతకర్ణి చేతులు చకచకా కంప్యూటర్లా పనిచేస్తున్నాయి.

కట్టుకొన్న మాస్కు కారణంగా ముఖంలోని భావాలు ప్రస్ఫుటంగా వ్యక్తమవటం లేదు.

పేసెల సముద్రపు అడుగు భాగంలో పేరుకొన్న నాచులాగ ఆకుపచ్చ రంగుతో భాసిల్లుతున్న ఆపరేషన్ టేబిల్ మీద నిశ్చింతగా విశ్రమిస్తున్నాడు ఒక వ్యక్తి. ఆ నిండుగా వెలుగుతున్న అయిదువేల వోల్టుల దేదీప్యమాన కాంతిలో, మానవతా సేవ కోసం దివినుండి భువికి దిగిన దేవతా మూర్తి లాగ ప్రస్ఫూర్తిల్లుతున్నాడు డాక్టర్ శాతకర్ణి.

అతని అందమైన ముక్కు చివర పేరుకొన్న స్వేద బిందువులు ఆ వెలుతురులో కలిసి కొత్త అందాల్ని సంతరించుకొని తళుక్కుమని మెరిసి మెరిసిపోతున్నాయ్.

ఆఖరి కుట్లు వేసి, ఫార్సెప్స్ నర్సుకి అందించి, మాస్క్ తీసివేసి ప్రగాఢంగా నిశ్వాసం చేశాడు డాక్టర్ శాతకర్ణి. అలసటగా థియేటరును విసర్జించి, ప్రైవేట్ కన్సల్టింగ్ రూమ్‌లో ప్రవేశించాడు. ఈజీచైర్‌లో వాలి, సొలిపోయాడు.

అతని వెనుకనే ఆ గదిలోకి ప్రవేశించింది హెడ్ నర్సు మాధురి.

శాతకర్ణి ఆ హాస్పిటల్ ప్రారంభించిన కొత్తల్లో మాధురి అక్కడ ఆయాగా చేరింది.

తన గత జీవితపు చీకటి తెరల మాటున హసించిన వెలుగు రేఖలను, రోగుల నయనానంద విశ్రాంత సంభావితాలలో చూసుకొంటూ వారి సేవలోనే తాదాత్మ్యం పొందసాగింది.

ఆమె ఓర్పు, సహనం, రోగుల పట్ల గల ప్రేమను చూసి, డాక్టర్ శాతకర్ణి ఆమె పట్ల లోకైక శోకికమైన ప్రగా[illegible]వాన్ని సంతరించుకున్నాడు. అందుకే ఆమెను అమెరికా పంపి నర్సు ట్రైనింగ్ ఇప్పించాడు. రోగుల సేవలో తన బాధల గాయాన్ని మాన్పు ప్రయత్నిస్తున్న మాధురి క్షణంలోనే అందరి మన్ననలు పొంది హెడ్ నర్సు గా ఎదిగింది.

హార్లిక్స్ కలిపి కప్పులో పోసింది మాధురి. డాక్టర్ శాతకర్ణి విశ్రమిస్తున్న ఈజీచైర్ వైపు నడిచింది.

"డాక్టర్!" మార్దవంగా పిలిచింది.

"యస్ ..."

"హార్లిక్స్ ..." సుకుమారంగా అందించింది.

"యస్ ... థాంక్యూ."

పుచ్చుకుంటూ మాధురి కళ్ళలోకి చూశాడు శాతకర్ణి. నిద్రలేమి వల్లన, అలసటవల్లన, బరువుగా వాలిపోతున్న తన కనురెప్పలను బలవంతంగా తెరిచి చూస్తోంది మాధురి.

"నీవు తీసుకున్నావా?" లాలనగా అడిగాడు.

"ఏమిటిని?"

"యీనాటి ... పేపర్ని" కప్పు చూపించాడు.

'నా ... ఇ వ్వా ...'

గతుక్కుపాటుతో తత్తరపడింది మాధురి.

శాతకర్ణి మనసు ఆర్ద్రమైపోయింది. జాలి మయమైపోయింది. వెచ్చటి కన్నీటితో పొంగి పొర్లింది.

"జీవితం నిరాడంబర[illegible]మైన సముద్రం మాధూ ..." అన్నాడు ఆప్యాయంగా.

లేచి టేబిల్ మీద ఉన్న సాసరు తీసుకుని సగం హార్లిక్స్ అందులో [illegible] మాధురి కిచ్చాడు. వద్దన్నా వినలేదు.

"నీ కోసం కాకపోయినా, మిమ్మల్ని అనుకొని బతికే లత లాంటి ఈ నరుడు కోసమైనా తాగాలి మాధూ ... తాగాలి" అంటూ లాలనగా బలవంతంగా తాగించాడు.

"[illegible]కోసం పొటుపడే [illegible] దాన్ని కూడా సాటిమనిషిగా గుర్తించి హార్లిక్స్ తాగించే మీ నవనీత హృదయ లాంఛనం [illegible] కాదని అవిడ ఎలా ఉండగలుగుతున్నారు డాక్టర్! ... ఎలా ఉండ గలుగుతున్నారు" ఆవేశంలో ముఖం దాచుకుని వలవలా ఏడుస్తూ అడిగింది మాధురి.

"ఏమో మాధూ ... ఏది ఏమైనా ఎప్పటికైనా తాను నా దరిచేరితే నా హృదయంలో తనకి గుడికట్టి ఆమెను దేవతగా ప్రతిష్ఠించుకోవాలని. తనకోసం నా హృదయ కవాటాలు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని నీకు తెలుసుగా, ఈ రోజు మా పెళ్ళి రోజు. సరిగా

అలనాడు విష్ణుశర్మ చెప్పిన 'మిత్రప్రాప్తి, మిత్ర భేదము, కాకోలూకీయము, లబ్ధప్రణాశం, అపరీక్షితకారిత్వం' అను 5 హితోపదేశ కథలను శ్రీ పాలంకి వెంకట రామచంద్రమూర్తి పిల్లలకీ, పెద్దలకీ ఉపయోగపడే రీతిలో మృదుమధుర శైలిలో రియగా చంద్ర వేసిన 100 బొమ్మలతో చందమామ సైజులో...

ఎమెస్కో బొమ్మల పంచతంత్రం

విజయదశమికి విడుదల

వెల: 10 రూపాయలే!

దీపావళి (20-10-79) లోపు ఏ పుస్తకాల షాపులోనైనా కొన్నా రూ. 9 లకే లభిస్తుంది పోస్టులో కావాలంటే రూ. 5 M.O. చేయండి. పుస్తకం విడుదల కాగానే — మిగతా రూ. 4 లకి వి.పి. పెట్టి పంపిస్తాము!

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500 003.

దంత వైద్యులు చెబుతున్నారు:
చిగుళ్ళ బాధలు, దంతక్షయం అరికట్టడానికి,
నియమానుసారంగా పళ్ళను బ్రష్ చేసుకొని,
చిగుళ్ళను మాలిష్ చేసుకోవాలి.

ఫోర్‌హెన్స్ టూత్ బ్రష్ వాడండి.
ప్రత్యేకంగా రూపొందించబడిన
ఫోర్‌హెన్స్ డబుల్-యాక్షన్ టూత్ బ్రష్
మీ పళ్ళను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను
మాలిష్ కూడా చేస్తుంది.




పళ్లను బ్రష్ చేసుకోవడానికి, చిగుళ్లను మాలిష్ చేసుకోవడానికి ఫోర్‌హెన్స్ పద్ధతి నేర్చుకోండి. "పళ్ల, చిగుళ్లను గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే రంగుల పుస్తకం ఉచితంగా కావాలంటే ఈ చిరునామాకు వ్రాయండి: ఫోర్‌హెన్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, డిపార్ట్‌మెంట్ నెం. B 9-185 పోస్టు బేగ్ 11463, బొంబాయి 400 020. ఏ భాషలో కావాలో వ్రాయండి

ఫోర్‌హెన్స్

డబుల్-యాక్షన్ టూత్ బ్రష్
— దంతవైద్యునిచే సృష్టింపబడిన
ఫోర్‌హెన్స్ టూత్ పేస్టుకు సరియైన జోడీ.

195F-152 TEL

నలభై సంవత్సరాల క్రితం ఇదే రోజున ఆ శుభదినం ప్రవేశించింది మా జీవన వసంత రాగాలాపనలో. ఇన్నాళ్ళయి, ఇన్నేళ్ళయి ఏ క్షణంలోనైనా "బావా..." అని తీయగా పిలుచుకొంటూ తను రావచ్చునన్న భ్రమతో ఇల్లంతా ఎప్పుడూ అలంకరించి ఉంచుతాను తనకి స్వాగతం చెప్పాలని. ఆ భ్రమలోనే తలుపులు తీసి పడుకొన్న నేరానికి పదివేల రూపాయల నగలు దొంగిలించబడ్డాయ్. ప్చ్! ... ఇట్సాల్‌రైట్ ... ధనం పోయినా నేను లెక్కచెయ్యను మాధూ ... నా రవళి నా చెంత చేరితే, ఈ యావత్ ప్రపంచాన్ని త్యజించి, నిర్జించి, వర్జించడానికైనా నేను సిద్ధమే."

ఆవేశంగా ఆవేదనని ఆక్రందించి చేతుల్లో మొహం కప్పుకున్నాడు డాక్టర్ శాతకర్ణి.

"ఎంత మంచి వారు డాక్టర్ మీరు? మీకు అభ్యంతరం లేకపోతే అమృత రాగాలు పలికించే మీ యౌవ్వన హృదయ వీణియ శ్రుతి ఎందుకు తప్పిందో చెప్పండి డాక్టర్. . . మీ ఉపశమనంలో నన్నూ భాగంపంచుకోనివ్వండి." మీనా ల్లాంటి కనులలో నీరు చిప్పిల్లగా అడిగింది మాధురి.

"చెబుతాను మాధూ. . . చెబుతాను. నా హృదయ బడబానలంలో చెలరేగుతున్న దావానలం నీతో చెప్పుకుని ఉపశమిల్లుతాను." నిగూఢంగా నిట్టూర్చి కొంత సేపు హాల్లో అటూ ఇటూ పచార్లు చేశాడు. తరవాత తోటలో పరుచుకున్న వెన్నెల వెలుగులలో కిటికీలోనుంచి ప్రసరిస్తున్న చీకటిని చూస్తూ జరిగిన దంతా చెప్పసాగాడు డాక్టర్ శాతకర్ణి.

* * *

వాల్తేరు ఎయిర్‌పోర్టులో ప్లేనుదిగి రిసెప్షన్ కౌంటర్లోకి పరిగెత్తింది రవళి ఆత్రుతతో నిండిన హృదయానందంతో. డాక్టర్ శాతకర్ణి ఇంటికి ఫోన్ చేసింది, ఆదుర్దా నిండిన గొంతులో. హాస్పిటల్‌నుంచి ఇంకా రాలేదని తెలుసుకుని హుటాహుటిని టాక్సీలో హాస్పిటల్‌కే బయలుదేరింది.

శోభనపు పెళ్ళి కూతురి చీర లాగ తెల్లగా, వెన్నెల వెలుగు లాగ చల్లగా మెరిసి పోతూంది టౌనులోకి తీసుకు పోయే తారు రోడ్డు.

స్వాతి చినుకులతో బీడు వారిన తన జీవితం తిరిగి చిగురించబోతున్నందుకు హృదయం ఆనందానంద కందోళిత మానసురాలయింది. రవళి రోజా బుగ్గలపై బావ శాతకర్ణి గూర్చిన వూహ తెచ్చిన వెచ్చని ఆవిరులు, మరి వెచ్చని కోర్కెల రంగుల హరివిల్లుని తలపించాయి.

గంటకు నూటఏభై మైళ్ళ వేగంతో తోలుతున్న టాక్సీ డ్రైవర్ని మరింత త్వరగా పోనిమ్మని హెచ్చరించింది రవళి.

డ్రైవర్ కాలు క్లచ్ పై గటిగా అదిమాడు. పడుచుదనపు కోరికలా ముందుకు సాగిపోతూంది రవళి ఎక్కిన టాక్సీ.

* * *

జరిగినదంతా చెప్పి, ఆవేశంగా వెను దిరిగాడు డాక్టర్ శాతకర్ణి.

విశ్రేష్టితయ్యై, విష్ణవదనయ్యై వింటున్న మాధురి భుజాలు గుచ్చి పట్టుకున్నాడు శాతకర్ణి.

"నా స్థానంలో నువ్వే ఉంటే ఏం చేసే దానివో చెప్పు మాధూ. . . చెప్పు. . ." అంటూ ఆవేదనగా మాధురిని కుదిపేస్తూ అడిగాడు డాక్టర్ శాతకర్ణి.

"చెబుతాను డాక్టర్. . . నా జబ్బ వదలండి మొదట.. మీ సుకుమార లతాపల్లవ అంగుళీ కాలు గుచ్చుకుంటాయి" అని అతని చేతుల నుంచి మృదువుగా తప్పించుకుని దూరంగా జరిగి "ఎన్ని దిగ్దిగంత విశాలాంత దుఃఖభాజనాలు దాగి ఉన్నాయ్ డాక్టర్ మీ హృదయాంత రాంతరాంతరాళంలో" అని కొనగోటితో కన్నీళ్ళు చిమ్ముకుంటూ ఆక్రోశించింది మాధురి.

మాధురి ఒడిలో మొహం దాచుకున్నాడు డాక్టర్ శ్రీకాంత్.

ఎడమ చేత్తో అతని పిన్ను నిమురుతూ కుడిచేత్తో అతని విశాల వక్షంపై ప్రసరిస్తున్న లేలేత ముంగురులు సవరిస్తూ అనునయించసాగింది మాధురి.

బయట వెన్నెల పిండారబోసినట్లుంది. లోపల నియోన్‌లైట్ల సిరిసిరి కాంతులు మొజాయిక్ ఫ్లోరింగ్‌పై బడి అనంత వింత కాంతులను సంతరించుకొంటున్నాయి. అరుబయట దొంగ చూపులు చూస్తున్న క్రోటన్సు పువ్వులు, శాతకర్ణి గత జీవితంలాంటి ఆ చీకట్లో, స్నిగ్ధంగా నవ్వుతున్నాయి.

"ఈ క్షణం ఇలా శాశ్వతం కానీ భగవాన్. . . నిన్నింకేమీ కోరుకోను. . .' మూగగా ప్రార్థించింది మాధురి అశ్లేషయమైన వ్యథాభరితమైన హృదయాంతరంతో.

* * *

బాం. . . తి వారి క్షమా భిక్ష కోరుకుందామని ఆత్రతగా మేడమెట్లు ఎక్కింది రవళి ఎన్ని మెట్లెక్కినా ఇంకా దూరంతరగనట్లే ఉంది. .ఆయాసపడుతూ మెట్లన్నీ ఎక్కింది. ఆత్రతగా ప్రతీ గది వెదుకసాగింది.

పరుగు పరుగున వస్తున్న రవళి ఆ గదిలోని దృశ్యాన్ని చూసినిశ్చేష్ట నిబడీకృతం అయిపోయింది. సుదృశ్యాన్ని ఆమకొని తీక్ష్ణంగా చూస్తోంది.

ఎదురుగా—

గదిలో

దేవస్థైన. . .తెల్లటి ధవళ వస్త్రాలు ధరించిన మెరుపు తీగ వంటి స్త్రీ. . .ఆమె వడిలో. . . ఆమె వడిలో. . . తాను ఏ దేవుడి పాద చరణారవిందిత ప్రేమమయమైన హృదయ కుసుమాంకితం కోవమైతే అగ్రులు జాచి వచ్చిందో. . . ఆ బావ. . .

"ఛీ ఛీ. . ." వేడి నిట్టూర్పు నిశ్వసించింది. ఆమె బావ వ్యధితభిహృదయాంతరాంతరాళం లోంచి.

ఉలిక్కిపడి తల ఎత్తి చూశారు డాక్టర్ శాతకర్ణి మాధురి.

మాధురి ఒక్క ఉదుటున లేచింది.

తత్తరపాటుతో కూడిన గగుర్పాటుతో లోపహించితుడైన డాక్టర్ శాతకర్ణి తల ఆ పూపులో వెళ్ళి టేబిల్ అంచుకు తగిలింది. రక్తధారలు స్రవించాయనం అయింది.

"ర. . .వ. . .ళీ. . ."

వేయి జన్మల నుంచీ వేచి ఉన్న అనురాగ స్రవంత దిగ్దాంతాలు వరద వెల్లువలా ప్రవహించి


నవదుర్గ బంపర్ ఆఫర్



రు. 5000/– ల విలువగల బహుమతులు గెలుచుకోనండి.

విప్లవకారుని పేరు తెల్పి ప్రథమ బహుమతి ఒక సాండర్డ్ టెలివిజన్ పొందండి. రెండవ బహుమతి రు. 1000/—లు నగదు. మూడవ బహుమతి రు. 130/ ల ఖరీదు చేయు రంగు వెలవని అద్దకపు ఆర్టు సిల్కు చీరె వగం ఖరీదున. మొదటి పది ఎంట్రీలు పంపిన వారు పది షర్టుముక్కలు ఉచితంగా పొందగలరు. మీ ఎంట్రీని ఈ ప్రకటన జరిగిన పదునేను దినములోపల పంపండి.

VIMAL ENTERPRIZES (APW) JAIGANJ, ALIGARH-202001



'Miss' లు 'Mrs' లు Miss కాకూడని పుస్తకం! వినోద విప్లవాల వినూత్న ప్రయోగం!

సనాతనం నుంచి అధునాతనానికి —ప్రయాణం— చదవండి

"భర్తల సభ" వివరాలు

"భర్తలలో ఇలా కో ఆపరేట్ చేసే వాళ్ళున్నారని నేను అనుకుని వుంటే, భర్తకు సబార్డినేట్‌గా వుండాలనే ఆత్మాభిమానపు హెచ్చరికవల్ల నేను పెండ్లిమాని వుండేదాన్ని గాదు" అంది మాలతి — ఎలా?

"అప్పుడు కాముకత, సౌందర్య భ్రమామలినమైన మానసిక వ్యసనం నుండి విముక్తమై..... మాత్రం అవుతుంది. అది సాంఘిక సమస్యలను సృష్టించదు. సౌందర్యాన్వేషులమై, సౌందర్యాన్ని అనుభవిస్తున్నామనే మిథ్యా అనుభూతి నుండి స్త్రీ పురుషు లిరువురూ విముక్తు లవుతారు" అంది పురుషద్వేషిణి — ఎలా?

ఇంకా ఎన్నో వింతగాధలు, విశేషాలతో వెలువడిన పుస్తకం:

వెల: 2-00 ; 10 పుస్తకాల పై ఆర్డరుకు 25%. డిస్కౌంటు గలదు.

అన్నిచోట్లా ఏజంట్లు కావలెను.

సుందరవల్లి పబ్లికేషన్సు, వేకనూరు, అవనిగడ్డ S.O. —521121.



మీ జుట్టుని నల్లగా యౌవ్వనంగా ఉంచండి

వంశపరంపర కారణంవల్ల, సరైన జాగ్రత్త తీసుకోనందువల్ల లేదా దిగులు వల్ల జుట్టు తెల్లబడుతున్నదా?

వస్‌మోల్ జుట్టు నల్లబరచేది. అనేక వేలమంది జుట్టు తిరిగి సహజసిద్ధంగా నల్లబరుస్తుంది. వాడటం సులభం

వస్‌మోల్ మీ జుట్టు రంగుని సహజస్థితికి తెస్తుంది—ప్రతి ఒక్క వెంట్రుకని గాఢమైన నలుపు రంగుకి మార్చుతుంది.

వస్‌మోల్ జుట్టుని మృదువుగా, సహజంగా నలుపు రంగుకి మారుస్తుంది.




వస్‌మోల్

కెమిస్టులందరివద్దా మరియు దుకాణాలలో ఎమల్సిఫైడ్ హెయిర్ డార్కనర్ (జుట్టును నల్లబరచేది) మరియు జుట్టు నల్లబరచే సువాసన తైలము లభిస్తుంది.

హైజనిక్ రిసెర్చి ఇనిస్టిట్యూట్

పోస్టు బాక్సు 1192, బొంబాయి-400 001.



national 116 TEL

**మనం ఎవర్ని గురించి ప్రపంచంలో తక్కువగా చెప్పుకుంటామో, వారిని గురించి ఉన్నత లోకాలలో ఎక్కువగా చెప్పుకుంటారు.**

— కాసిన్

హాపించాయి శాతకర్ణి, నీరవ, నీరవ ఆక్రందనలో.

"థూ. . ." అని, గిరుక్కున వెనుదిరిగి మెట్ల మీద మంచి పరుగు వేగంతో దిగసాగింది రవళి.

తను చూసిన దాన్ని అపార్థం చేసుకుందని పవిత్రత తప్ప తమ మధ్య మరో ఉద్దేశం లేదని చెప్పాలనుకొన్న శాతకర్ణి ఆశ నిర్గంధిత కుసుమ విలాపితం అయిపోయింది.

రవళి మెరుపు వేగంతో మెట్లు దిగుతూంది. పదేసి మెట్లు ఒకేసారి దాటుతూ, ఆవేశ పూరిత బాధావ్యధిత మానసికాందోళనా బంధితంలో దిగుతున్న ఆమెను చేరలేకపోతున్నారు డాక్టర్ శాతకర్ణి, మాధురి.

రవళికి తన ముందు అంతా చీకటి భవితవ్యం కనిపిస్తూంది.

డాక్టర్ శాతకర్ణికి లయ విన్యాసం చేస్తున్న రవళి పాదాలు మాత్రమే కనిపిస్తున్నాయి.

మాధురికి జగమంతా డాక్టర్ శాతకర్ణి రక్తంతో నిండి పోయినట్టు కనిపిస్తూంది.

వాయు వేగంతో చేసిన ప్రయాణంలో అలిసి సొలిసి ఉన్న రవళి అయిదు నిమిషాలు మెట్లుదిగేసరికే విస్రాంత అయిపోయింది.

అంతవరకు తన శరీరంలో సగానికి పైగా రక్తాన్ని పోగొట్టుకున్నప్పటికీ, రవళి పాదాల పైనే దృష్టిసారించి మెట్లుదిగుతున శాతకర్ణి తన కంటి పాపపై ప్రసరించిన ఆ దృశ్యానక భయానకాన్ని చూసి "రవళీ" అని పెద్దగా పెనుకేక పెట్టి మూర్ఛిల్లి ఘూర్కిల్లాడు.

( అనంతం )


• • •

కళ్ళ వీళ్ళత' చదవటం ఆపింది సుధశ్రీ.

మరో నాలుగేళ్ళు బతికి ఉండనేమో నన్న బెంగతో, సంపాదకుని ముందు మాట చదవటం పూర్తి అయ్యేసరికి మొహం తిరిగి పడిపోయారు మామ్మగారు.

ఆవిడ కోడలు కన్నీళ్ళతో తడిసి ముద్దయిన పైట కొంగు పిండుకో సాగింది.

మొత్తానికి అందరూకూడా శాతకర్ణి చూసిన ఆ "దృశ్యానక భయానకం" ఏమిటి? రవళి కేమయింది? అపార్థాలు సమసి పోతాయా? బావా మరదళ్ళు ( ఆ అరవై అయిదేళ్ళ పడుచు తనంలో అయితేనేంగాక ) కలుసుకునే "అదృష్ట దృష్ట క్షణం" సమీపించిందా? వగైరా ప్రశ్నలకు సమాధానాలకై అటు ఢిల్లీ ఆస్పత్రి స్పెషల్ వార్డు మంచం దగ్గరకు వెళ్ళలేక, ఇటు తరవాత వారం తాలూకు 'ఇష్యూ' వచ్చేదాకా ఆగలేక సతమతమతుసతమమ సాగారు. ✱




## మగదిక్కు

(ర. ఎం. ఎస్: పైడిపాటి సుబ్బరామశాస్త్రి. ప్రచురణ: పైడిపాటి పబ్లికేషన్స్, మారుతీనగర్, విజయవాడ—4. పుటలు: 323. వెల: 10—00)

"అసలు ఆడదానికి మగదిక్కు అంటూ ఉంటే మిగతా వాళ్ళు 'అంద్రదెబ్బ'గా పెచ్చు పెరగరు. మగదిక్కు కావాలంటే పెళ్ళి చేసుకోవలసిందే. పెళ్ళి అనేది ఎన్ని రోగాలకో విరుగుడు అవుషధం. పంట చేనుకు మగవాడు కంచె వంటి వాడు. ఆ రక్షణ గొప్పది" ( 231 పుట ) ఈ సందేశ మివ్వడమే రచయిత ప్రధానోద్దేశంగా కనిపిస్తుం దీ నవలలో. జరుగుబాటులేని వైదిక బ్రాహ్మణ కుటుంబాల పరిస్థితుల్ని ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని, ఆ కుటుంబాల్లో కన్యలు ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరంగా చిత్రించే ప్రయత్నం జరిగిం దీ నవలలో. ఎం. ఏ. చదువుకుని ఉద్యోగం చెయ్యగానే ఆధునిక మహిళా వర్గంలో చేరిపోవడం లేదు ఆడపిల్ల. సంప్రదాయమూ, కులమూ, తల్లిదండ్రులూ, బంధువులూ, ఇరుగుపొరుగూ ఆమెను అంటిపెట్టుకునే ఉండి భవిష్యత్తును, సుఖ దుఃఖాల్ని తీర్చి దిద్దుతూ ఉంటారు. ఒక కులంలోనే పుట్టినా సరోజినికీ, సురేఖకీ ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా, వారి తండ్రుల వ్యక్తిత్వాల దృష్ట్యా, ఏర్పడిన జీవిత సమస్యలు భిన్నంగా ఉండటం గమనిస్తాము. సరోజనికి పెళ్ళి కాకపోవడం సమస్య. సురేఖకి చాలా చిన్న తనంలోనే పెళ్ళవడం సమస్య. ఇద్దరి సమస్యలూ అలా తయారు కావడానికి వాళ్ళ తల్లిదండ్రుల ఆశయాలే కారణం. ఆ తండ్రులు రంగం నుంచీ తప్పుకున్న తర్వాత, విద్యావంతులై ఉద్యోగం చేస్తూ ఒక ప్రతిపత్తి కలిగి ఉండి కూడా సరోజినీ, సురేఖలు స్వయంగా తమ సమస్యల్ని తాము పరిష్కరించుకోలేకపోవడం అనే వాస్తవికతను చిత్రించడంలో రచయిత కృతకృత్యు లయ్యారు. ఇద్దరూ ఒకరి మీద ఒకరు ఆధారపడినా పరిష్కారం లభించలేదు. ఎవరి 'మగదిక్కు' వారికి లభించినప్పుడే పరిష్కారం లభించింది. ఇది రచయిత దృక్పథం తెచ్చిపెట్టిన బలవంతపు పరిష్కార మేమీ కాదు. సమాజంలో స్త్రీకి రక్షణ వివాహ వ్యవస్థలోనే ఉన్నది. అనే నేటి పరిస్థితిని యథాతథంగా మరో సారి ఈ నవల ద్వారా రుజువు చేయడం జరిగింది. 'విమెన్స్ లిబ్' అనే వాళ్ళ కిది నచ్చదు.

నవలలో కథా నాయకుడు పురోహిత వృత్తి చేసుకుంటూ, ఇంగ్లీషు అట్టే చదవని యువకుడు. పౌరోహిత్యం కూడా ఒక వృత్తియేననీ దాన్ని ఈసడించుకోవలసిన అవసరం లేదనీ, పౌరోహిత్యం చేపట్టినంతమాత్రాన ఆధునిక సమాజంలో ఒక వ్యక్తి అప్రయోజకుడూ ఛాందసుడూ కానక్కరలేదనీ, కథానాయకుని వ్యాపకాల ద్వారా, మంచితనం ద్వారా, అన్నిటినీ మించిన అతని ఉత్తమ సంస్కారం ద్వారా రచయిత నిరూపిస్తూ పోయారు. చివరకు సరోజినిని వివాహ మాడేటప్పటికి అతను ఆ వృత్తి వదలి, పుస్తకాలు షాపు పెట్టుకున్నట్లు ముగింపుచేశారు. ఈ మార్పు కూడా 'వేళకాని వేళ భోజనం, తిరగడం' అనేక కారణాల వల్ల ... ఎం. ఏ. చదివిన పంతులమ్మ భర్త పౌరోహిత్యం చెయ్యడం నా మోషీ అనికాదు! రచయిత సంప్రదాయాల పట్ల, ఫాషన్ల పట్ల చూపిన ఆచరణాత్మకమైన వివేచనా దృష్టి అమోద యోగ్యంగా ఉంది. ఒక వయసు దాటాక స్త్రీకి తండ్రికాని అన్నకాని మరో బంధువుగాని 'మగదిక్కు' స్థానాన్ని పూరించలేడనీ, భర్తకే ఆ స్థానం ప్రత్యేకించబడిందనీ కథలో ఎన్నో సన్నివేశాల ద్వారా నిరూపించారు రచయిత. సరోజినికి బావ సూర్యం. సరోజిని నిస్సహాయ స్థితిని సంపాదననూ చూసి, వలసన్ని చేజిక్కించుకునే అవకాశమూ, తెలివితేటలూ ఉన్నవాడే. అయినా, అతను చూపిన నిగ్రహం, పరిపక్వతతో సరోజినిని స్వయంగా తన్ను కోరేదాకా అంగీకరించక పోవడం, సూర్యం వ్యక్తిత్వాన్ని ఆదర్శప్రాయం చేస్తోంది. స్త్రీ పట్ల ఇటువంటి గౌరవం లేని మగవాడు ఎన్ని ప్రేమ పాటాలూ, సెంటిమెంట్లూ వల్లించినా, భర్తగా నిజమైన మగదిక్కు కాలేడు! ఈ నవలకి 'మగదిక్కు' అని పేరు పెట్టడం ద్వారా స్త్రీలను కించపరచడం జరిగిందేమోనన్న అపోహకి ఆస్కారం లేకుండా, స్త్రీ పురుషుల సంబంధంలో వ్యక్తిత్వానికీ స్వేచ్ఛకూ ప్రాధాన్యం ఇస్తూనే, అది వ్యర్థమైన అహంకారంగా గిడస బారి పోకుండా, ఒకరి కొకరు మనసా సమర్పించుకోవడంలో చరితార్థత ఉన్నదనీ, లౌకిక వ్యవహారంలో ఆ సమర్పణ స్వరూపం ఇలా ఉంటుందనీ నిరూపించడంలో నవల విశిష్టతను సంతరించుకున్నది. వివాహ సమస్యను ఇతివృత్తంగా చర్చించిన నవలల్లో ఒక మంచి నవలగా ఇది గణనకు వస్తుంది.

—ఆర్. ఎ. ఎస్.

## స్వీకారం

ఇహంలో పరం: కవితా సంపుటి. రచయిత కొటికలపూడి వేంకట సూర్యనారాయణశాస్త్రి, 45 పేజీలు. ప్రతులకు: శుభోదయ, దాబాగార్డెన్స్, విశాఖపట్నం — 53000?. వెల : ఆరు రూపాయలు.

* * *

నమస్థానం హైస్కూల్ (బొబ్బిలి)సావనీర్. పాఠశాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రచురించిన సావనీర్. ✱

Printed and Published on behalf of Andhra Prabha Private Ltd., by R. RAMAKRISHNAN, at the Dinamani Press, Express Estate, Madras-600 002 Editor: VIDVAN VISWAM.